విశాలాంధ్ర
బుధవారం 11 అక్టోబరు 2023

విశాలాంధ్ర గోదావరి జిల్లా
ఏలూరు, పశ్చిమగోదావరి

ఇళ్ల నిర్మాణ ప్రగతిలో అలసత్వాన్ని సహించేది లేదు

విశాలాంధ్ర -ఏలూరు: జిల్లాలో ఇళ్ల నిర్మాణాల ప్రగతి సాధనలో అలసత్వాన్ని సహించేది లేదని సంబంధిత అధికారులకు జిల్లా కలెక్టర్ వె. ప్రసన్న వెంకటేష్ స్పష్టం చేశారు.స్థానిక జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో మంగళవారం నవరత్నాలు-పేదలందరికి ఇళ్ల నిర్మాణ ప్రగతి, డిశంబరు 2023 నాటికి నిర్దేశించిన 25 వేల ఇళ్ల నిర్మాణం పూర్తిచేసే అంశాలపై

గృహనిర్మాణ శాఖ సహాయ ఇంజనీర్లు, ఉప కార్యనిర్వాహక ఇంజనీర్లు, డివిజన్ హెడ్ అధికారులు, విద్యుత్, ఆర్ డబ్ల్యూఎస్,అధికారులతో కలెక్టర్ వె. ప్రసన్న వెంకటేష్ సమీక్షించారు. ఈ సందర్భంగా నియోజకవర్గాల వారీగా ఇళ్ల ప్రగతి, మౌలికసదుపాయాల కల్పనపై సంబంధిత అధికారులతో సమగ్రంగా సమీక్షించారు. ఇళ్ల నిర్మాణాల ప్రగతి సాధనలో ఏమైన సమస్యలుంటే తెలియజేయాలని సమావేశంలో పాల్గొన్న అధికారులకు సూచించగా వారు తీసుకువచ్చిన పలు సమస్యలకు అక్కడికక్కడే జిల్లా కలెక్టర్ ప్రసన్న వెంకటేష్ పరిష్కారం చూపారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ వె. ప్రసన్న వెంకటేష్ మాట్లాడుతూ ఇళ్ల నిర్మాణాల ప్రగతి సాధనలో షోకాజ్ నోటీసులు ఇప్పించుకొనే పరిస్థితులు తెచ్చుకోకుండా లక్ష్యాలను సాధించాలన్నారు. డిశంబరు 2023 నాటికి 25 వేల ఇళ్ల నిర్మాణాలు పూర్తిచేసే విషయంపై పూర్తి శ్రద్ధ పెట్టాలన్నారు. ఈ సమావేశంలో గృహనిర్మాణ సంస్థ ఇన్‌చార్జి జిల్లా అధికారి డాక్టర్ ఆర్. విజయరాజు , గ్రామీణ నీటిపారుదల ఎస్ఇ సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

పారిశుద్ధ్య సిబ్బందికి వ్యాపారస్తులు సహకరించాలి

విశాలాంధ్ర-ఏలూరు: వ్యాపారులు రోడ్లపై చెత్తాచెదారం వేయకుండా పారిశుద్ధ్య సిబ్బందికి సహకరించాలని నగరపాలకసంస్థ కమిషనర్ సంక్రాంతి వెంకటకృష్ణ తెలిపారు. మంగళవారం 1వ పట్టణ ప్రాంతంలోని చేపల మార్కెట్లో సుడిగాలి



పర్యటన చేసి మార్కెట్ ప్రాంతంలోని అన్ని షాపులను పరిశీలించారు. అక్కడ వ్యాపారులతో మాట్లాడి స్థానిక సమస్యలను అడిగి తెలుసుకోవడంతో పాటు పారిశుధ్య నిర్వహణకు నగరపాలకసంస్థ సిబ్బందికి సహకరించాలని కోరారు. అనంతరం మార్కెట్ ప్రాంతంలో గుర్తించిన సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా కమిషనర్ సంక్రాంతి వెంకటకృష్ణ మాట్లాడుతూ వ్యాపారులందరూ రోడ్లపై చెత్తాచెదారం వేయకుండా పారిశుద్ధ్య సిబ్బందికి అందించాలన్నారు. ఈ పరిశీలనలో డిఈ పిలగల కొండలరావు, తదితరులు కమిషనర్ వెంట వున్నారు.

రాష్ట్రంలో అవినీతిరహిత పాలన

విశాలాంధ్ర-నరసాపురం : రాష్ట్రంలో అవినీతి లేని పాలన నడుస్తున్నదని రాష్ట్ర ప్రభుత్వ చీఫ్ విప్ ముదునూరి ప్రసాదరాజు పేర్కొన్నారు. మండలంలోని కంసాల బేతపూడి గ్రామ సచివాలయం వద్ద మంగళవారం జరిగిన

జగనన్న ఆరోగ్య సురక్ష మెడికల్ క్యాంపును ప్రభుత్వ చీఫ్ విప్ ముదునూరి ప్రసాదరాజు సందర్శించారు. పేదవాడు వైద్యానికి ఆర్థికంగా ఇబ్బంది పడకూడదని జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం ప్రతిష్టాత్మకంగా చేపట్టి రాష్ట్రవ్యాప్తంగా ఒకేసారి వైద్య పరీక్షలు నిర్వహిస్తున్నామన్నారు. గ్రామంలో 388, కుటుంబాలకు వైద్య పరీక్షలు నిర్వహించి ఆరోగ్య సమస్యలు ఉన్న 377, మందికి కూపన్లు అందజేశామన్నారు. ఇక్కడ నయం కానీ గుండె, క్యాన్సర్, పెరాలసిస్, వంటి రోగాలను ఆరోగ్యశ్రీలో చేర్చిన ప్రైవేటు ఆసుపత్రులకు పంపించి ప్రభుత్వం ఖర్చుతో వైద్యం చేయించనున్నట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో ఎన్ శివ,ఏఎంసీ చైర్మన్ గుబ్బల, జడ్పీ టీసీ సభ్యులు బొక్క రాధాకృష్ణ గ్రామ సర్పంచ్ బెల్లపు శ్రీరోజారాణి, మాజీ ఏఎంసీ చైర్మన్ తిరుమని కృష్ణంరాజు తదితరులు పాల్గొన్నారు.

దాడిస్ రోడ్‌తో భద్రత

విశాలాంధ్ర -భీమవరం: వాహన చోదకులకు బాటసారులకు భద్రత కల్పించే విధంగా పోలీసులతోపాటు దాడిస్ రోడ్ ఎంతో ఉపయోగపడుతుందని పూర్తి వాహన సమాచారాన్ని దాడిస్ రోడ్ యాప్ ద్వారా చేసుకోవచ్చు నని ట్రాఫిక్ సిఐ దాస్ అన్నారు.

ఆర్.ఆర్.డి.ఎస్ ప్రభుత్వ కళాశాల స్వర్ణోత్సవ వేడుకల కమిటీ అధ్వర్యంలో రోడ్డు భద్రత, ట్రాఫిక్ అవగాహన, దాడిస్ రోడ్ యాప్ బ్రోచర్ ను మంగళవారం కళాశాలలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ట్రాఫిక్ సిఐ మాట్లాడుతూ విద్యార్థులు తప్పనిసరిగా వాహనం నడిపేటప్పుడు హెల్మెట్ వాడాలని, పోలీసులు వాహనాన్ని ఆపినప్పుడు దాడిస్ రోడ్ యాప్ ద్వారా అన్ని రికార్డులను చూపించ వచ్చునని, సుమారు 8 రకాల సౌకర్యాలున్నాయని తెలిపారు. కార్యక్రమంలో దాడిస్ రోడ్ డైరెక్టర్ వర్మ, కమిటీ సభ్యులు చెరుకువాడ రంగసాయి, కళాశాల ఎన్ఎస్ఎస్ ఆఫీసర్ డాక్టర్ కాకుమాని శ్రీనివాస్ రావు, అధ్యాపకులు పి.అమూల్యరావు, గౌతమ్ తదితరులు పాల్గొన్నారు.

19న ఎస్ఆర్‌కేఆర్‌లో హేక్తాన్

విశాలాంధ్ర -భీమవరం: ఈనెల 19, 20 తేదీల్లో ఎస్ ఆర్ కె ఆర్ ఇంజనీరింగ్ కళాశాలలో హ్యాక్ ఓవర్ ఫ్లో - 2 కె 23, పేరుతో 24 గంటల హేక్తాన్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ కె.వి.మురళీకృష్ణంరాజు తెలిపారు. ఇందుకు సంబంధించిన

పోస్టర్ను కళాశాల డైరెక్టర్ డాక్టర్ ఎం.జగపతి రాజు మంగళవారం విడుదల చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ జగపతి రాజు మాట్లాడుతూ కళాశాల కోడింగ్ క్లబ్, ట్రైనింగ్ అండ్ ప్లేస్మెంట్ సెల్, కంప్యూటర్ సైన్స్ ఇంజనీరింగ్ డిపార్ట్మెంట్ సంయుక్తంగా అధ్వర్యంలో జరుగుతున్న హేక్తాన్ ప్రతిభ నైపుణ్యాన్ని వెలికి తీసేందుకు ఎంతగానో దోహదపడుతుందని పేర్కొన్నారు. కార్యక్రమంలో కంప్యూటర్ సైన్స్ ఇంజనీరింగ్ హెడ్ డాక్టర్ వి.చంద్రశేఖర్, హేక్తాన్ కోఆర్డినేటర్స్ డాక్టర్ కె.ఆర్.సత్యనారాయణ, అసిస్టెంట్ ప్రొఫెసర్ కె.డేవిడ్ రాజు తదితరులు పాల్గొన్నారు.

గ్రామాల అభివృద్ధే లక్ష్యం

విశాలాంధ్ర -భీమవరం టౌన్ : గ్రామాలే దేశానికి పట్టుకొమ్మలని, గ్రామాల అభివృద్ధికి ముఖ్యమంత్రి జగన్ పెద్ద ఎత్తున నిధులు వెచ్చిస్తున్నారని ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్ అన్నారు. భీమవరం మండలం లోసరి గ్రామంలో రూ. 40 లక్షల నిధులతో నిర్మించిన గ్రామ సచివాలయ నూతన

భవనాన్ని ఆయన మంగళవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పాలనను ఇంటి ముందుకు తీసుకురావడమే లక్ష్యంగా వలంటీర్ వ్యవస్థను, సచివాలయ వ్యవస్థను ప్రారంభించినట్టు తెలిపారు. యనమదుర్రు డ్రెయిన్ పై నిరుపయోగంగా ఉన్న వంతెనలకు అప్రోచ్ రోడ్ల నిమిత్తం రూ. 36 కోట్ల నిధులను మంజూరు చేయించినట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో భీమవరం ఆర్డీవో దాసిరాజు, ఎంపీపీ పేరిచర్ల విజయ నరసింహారాజు, జెడ్పీటీసీ కాండ్రేగుల నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్ భారాలకు వ్యతిరేకంగా
వామపక్షాలు సంతకాల సేకరణ

భీమవరంలో రౌండ్ టేబుల్ సమావేశం

విశాలాంధ్ర-ఏలూరు: వివిధ పేర్లతో పెంచిన విద్యుత్ చార్జీలు రద్దు చేయాలని,స్మార్ట్ మీటర్లు బిగించి వినియోగదారులపై భారం మోపటాన్ని ఆపాలని, 2020 కేంద్ర ప్రభుత్వ విద్యుత్ సంస్కరణల చట్టాన్ని ఉపసంహరించాలని డిమాండ్ చేస్తూ సిపిఐ, సిపిఎం సిపిఐ(ఎం.ఎల్) న్యూడెమోక్రసీ ఆధ్వర్యంలో మంగళవారం ఏలూరు మున్సిపల్ కార్యాలయం వద్ద సంతకాల సేకరణ ప్రారంభించారు. పెంచిన విద్యుత్ ఛార్జీలు రద్దు చేయాలని, స్మార్ట్ మీటర్లు బిగించవద్దని, విద్యుత్ సంస్కరణల చట్టాన్ని రద్దు చేయాలని, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ప్రజా వ్యతిరేక విధానాలు నశించాలని పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. ఈ సందర్భంగా సిపిఐ ఏలూరు జిల్లా కార్యదర్శి మన్నవ కృష్ణ చైతన్య,సిపిఐ(ఎం.ఎల్) న్యూ డెమోక్రసీ జిల్లా అధికార ప్రతినిధి యు వెంకటేశ్వరరావు, సిపిఎం జిల్లా కార్యదర్శి ఎ.రవి ప్రసంగిస్తూ ఇప్పటికే అనేక సమస్యలతో సతమతమవుతూ ఇబ్బంది పడుతున్న ప్రజల పైన మోయలేని భారాలు మోపే విధంగా విద్యుత్ ఛార్జీలు పెంచటం దారుణమని అన్నారు. కేంద్రంలోని మోడీ, షా ల ప్రభుత్వం తీసుకొచ్చిన విద్యుత్ సంస్కరణల చట్టాన్ని ఏ రాష్ట్రంలో అమలు చేయకముందే ఆంధ్రప్రదేశ్ లో ముఖ్యమంత్రి జగన్ ఆగమేఘాల మీద అమలు చేస్తూ విద్యుత్ ఛార్జీలు పెంచారని విమర్శించారు. 6రకాల పేర్లతో విద్యుత్తు భారాలు మోపుతున్నారని అన్నారు. 2014లో వాడిన కరెంటుకు కూడా ఇప్పుడు చార్జీలు వసూలు చేయటం దారుణమని విమర్శించారు. స్మార్ట్ మీటర్లు బిగించి, ఫోన్ రీఛార్జి లాగా ప్రీపెయిడ్ రీఛార్జ్ చేసుకుంటే గాని విద్యుత్తు వాడుకోలేని విధంగా కొత్త విధానం తీసుకొస్తున్నారని, ఇది ఎంత మాత్రం ఆమోదయోగ్యం కాదన్నారు.ఈ విద్యుత్ భారాలకు వ్యతిరేకంగా ప్రజలు ఉద్యమాలకు సిద్ధం కావాలని విజ్ఞప్తి చేశారు. పెంచిన విద్యుత్ చార్జీలను వ్యతిరేకిస్తూ 10 వామపక్ష పార్టీలు రాష్ట్రవ్యాప్తంగా చేపట్టిన సంతకాల సేకరణ కార్యక్రమంలో ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొనాలని విజ్ఞప్తి చేశారు. అనంతరం ఫ్లెక్సీ పై సంతకాలను చేసి ప్రారంభించారు. అనేకమంది సంతకాలు చేశారు.ఈ కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు డేగా ప్రభాకర్, ఏలూరు ఏరియా సహాయ కార్యదర్శి కురెళ్ల వర ప్రసాద్,రాష్ట్ర కంట్రోల్ కమిషన్ కార్యదర్శి బండి వెంకటేశ్వరరావు, ఆంధ్రప్రదేశ్ కౌలు రైతు సంఘం జిల్లా అధ్యక్షులు గన్ను వెంకటరావు, కార్యదర్శి దొంతా కృష్ణ, నాయకులు మావూరి విజయ, బల్ల కనకాదుర్గారావు, బుగ్గల ప్రభాకర్రావు,యర్రా వెంకటేశ్వరావు, తెర్లపు శ్రీను, కొండేటి రాంబాబు, సామన శ్రీరాములు, అడ్డగర్ల ఇందిర, ఉప్పులూరి లక్ష్మి,ఉప్పులూరి భవాని, అజీజ్, రషీద్,సిపిఎం నాయకులు బి.సోమయ్య, బి.జగన్నాధ రావు, వి.సాయిబాబు,చల్లా పైడియ్య, గనిగంటి కోటేశ్వర రావు, వి.ఎస్. ప్రసాద్, సిపిఐ(ఎం.ఎల్) న్యూ డెమోక్రసీ నాయకులు ఎర్రా శ్రీనివాసరావు ,మంగం అప్పారావు,డి. వీరి నాయుడు, భద్రం, నాగేశ్వరరావు, త్రినాథ్, ఐ.ఎఫ్.టి.యు. నాయకులు కోరాడ అప్పారావు, శ్రీను, నూకరాజు, వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.

భీమవరంలో : ప్రజలపై ఎటువంటి భారాలు మోపబోమని చెప్పి అధికారంలోకి వచ్చి ఎన్నికల హామీలను విస్మరించి ప్రజలపై విపరీతమైన భారాలు మోపుతున్న జగన్ సర్కారు కు బుద్ధి చెప్పాలని, రాష్ట్రంలో పెంచిన విద్యుత్ చార్జీలను తక్షణం విరమించుకోవాలని సీపీఐ జిల్లా కార్యదర్శి కోనాల భీమారావు డిమాండ్ చేశారు. పెంచిన విద్యుత్ ఛార్జీలు తగ్గించాలని డిమాండ్ చేస్తూ వామపక్షాలు చేపట్టిన ఆందోళనల్లో భాగంగా మంగళవారం భీమవరం సిపిఎం కార్యాలయంలో కోనాల అధ్యక్షతన రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కోనాల మాట్లాడుతూ ట్రూ అప్ ఛార్జీలు, ఇంధన సర్దుబాటు చార్జీలు, పీక్ టైం ఛార్జీలు, పెనాల్టీల రూపంలో రాష్ట్రంలో ప్రజలను విద్యుత్ ఛార్జీలతో దోచేస్తున్నారని మండిపడ్డారు. ఆందోళనల్లో భాగంగా అక్టోబర్ 12న ప్రకాశం చౌక్‌లో కరపత్రాల పంపిణీ చేపట్టాలని, ఆందోళన కార్యక్రమాలు వాడవాడలా వీధివీధినా నిర్వహించాలని అక్టోబర్ 15న ప్రజా బ్యాలెట్ నిర్వహించాలని కోనాల వివరించారు. సిపిఎం జిల్లా కార్యదర్శి బి.బలరాం మాట్లాడుతూ పెంచిన విద్యుత్ చార్జీలను,స్మార్ట్ మీటర్లను పెట్టే ఆలోచనను తక్షణం విరమించుకోవాలని డిమాండ్ చేశారు. ఫార్వర్డ్‌బ్లాక్ జిల్లా కార్యదర్శి లంకా కృష్ణమూర్తి మాట్లాడుతూ రాష్ట్రంలో పరిశ్రమల్లేవు, అభివృద్ధిలేదు,రోడ్లు లేవు, ఉపాధిలేదు... ధరలు మాత్రం విపరీతంగా పెంచి సామాన్య మానవులను బతకలేని దుస్థితిలోకి నెట్టివేసిందన్నారు. ఎంసిపిఐయు జిల్లా కార్యదర్శి రొంగల సత్యనారాయణ మాట్లడుతూ ఈ నెల 12 నుండి వామపక్షాల ఆధ్వర్యంలో పెంచిన విద్యుత్ చార్జీలపై ప్రచారం చేస్తామని తెలియజేశారు. కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ఏరియా కార్యదర్శి చెల్లబోయిన రంగారావు, ఎం.సీతారాం ప్రసాద్, సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు జె.ఎన్.వి గోపాలన్ తదితరులు పాల్గొన్నారు.

జంగారెడ్డిగూడెంలో: రాష్ట్రంలో విపరీతంగా పెరిగిన విద్యుత్ చార్జీలు తగ్గించాలని, రైతులకు స్మార్ట్ మీటర్లను బిగించే ప్రక్రియను తక్షణమే నిలిపివేయాలని సిపిఐ మండల కార్యదర్శి జే.వి. రమణ రాజు, సిపిఎం పట్టణ కార్యదర్శి చల్లారి మాణిక్యాలరావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. స్థానిక ఆర్టీసీ బస్టాండ్ వద్ద ఉన్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహం వద్ద వామపక్షాల ఆధ్వర్యంలో సంతకాల సేకరణ నిర్వహించారు. ఈ సందర్భంగా జే.వి.రమణ రాజు, మాణిక్యాలరావు మాట్లాడుతూ వేసవి కాలం దాటి మూడు నెలలు అవుతున్నా,ప్రజలు విద్యుత్ వాడకాలు తగ్గించినా కూడా కరెంట్ బిల్లులు మాత్రం తగ్గకుండా అధిక శాతం రావడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారన్నారు.ఎన్నికలకు ముందు పెరిగిన విద్యుత్ ఛార్జీలు తగ్గిస్తామని, 200 యూనిట్లు వరకు ఎస్ సి, ఎస్ టి లకు

ఉచిత విద్యుత్ ఇస్తామని వైసిపి ప్రభుత్వం మాట ఇచ్చి వారికి కూడా బిల్లులు పంపుతు నమ్మకద్రోహం చేసిందన్నారు. ప్రజలపై వివిధ రూపాలలో విద్యుత్ భారాన్ని మోపిందని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం విద్యుత్ ఛార్జీలు తగ్గించాలని,రైతులకు బిగించే స్మార్ట్ మీటర్ల ప్రక్రియను వెంటనే నిలిపివేయాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో సీపీఐ మండల సహాయ కార్యదర్శి కుంచె వసంత రావు,మండల కమిటీ సభ్యులు గొలిమే బాలయేసు,తాళ్లూరి నాగరాజు, హనుమంతు, గట్టయ్య, ఆశీర్వాదం,దుర్గా ప్రసాద్,సీపీఎం నాయకులు వంగా గోపి, ఆరేటి రామచంద్రరావు,ఎస్.కే.మహబూబ్ సుభాని తదితరులు పాల్గొన్నారు.

కొయ్యలగూడెంలో : విద్యుత్ భారాలు తగ్గించాలని, స్మార్ట్ మీటర్లు నిలిపివేయాలని కోరుతూ వామపక్ష పార్టీల పిలుపుమేరకు పట్టణంలో సంతకాల సేకరణ చేపట్టారు. ఈ సందర్భంగా సిపిఐ మండల కార్యదర్శి జమ్మి

శ్రీనివాసరావు మాట్లాడుతూ వేసవికాలం గడిచినా విద్యుత్ బిల్లులు భారీగా వస్తున్నాయని, ప్రతినెల విద్యుత్ చార్జీలు పెరుగుతున్నాయి తప్ప తరగడం లేదని అన్నారు. ఎన్నికల సందర్భంగా పెరిగిన విద్యుత్ ఛార్జీలు తగ్గిస్తామని, 200 యూనిట్లు వరకు అందరికీ ఉచిత విద్యుత్ ఇస్తామని వైసీపీ ప్రభుత్వం మాట ఇచ్చి నమ్మకద్రోహం చేసిందని అన్నారు. వామపక్ష పార్టీల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న నిరసన కార్యక్రమాలలో ప్రజలు పాల్గొని మద్దతు తెలియజేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు కట్ట మహా లక్ష్మయ్య, ఆకుల దుర్గారావు, కడియం సీతారాములు,ఎస్.శివకుమార్,ఇ ,గోపి, రాచూరి దుర్గారావు, మర్రి త్రిమూర్తులు, పిల్ల తంబారావు తదితరులు పాల్గొన్నారు.

డిస్ట్రిక్ట్ ఎక్స్‌పోర్టు హబ్ ప్రారంభం

విశాలాంధ్ర-భీమవరం: కేంద్ర ప్రభుత్వం దేశంలోని ప్రతి జిల్లా నుండి ఎగుమతులను ప్రోత్సహించడానికి డిస్ట్రిక్ట్ ఎక్స్‌పోర్టు హబ్ (డిఈహెచ్) ప్రారంభించింది. ఇందులో

భాగంగా మంగళవారం కలెక్టరేట్‌లోని స్పందన హాల్‌లో ఎగుమతి దారులు, స్థానిక పారి శ్రామికవేత్తలతో భాగస్వాముల సంప్రదింపుల కార్యక్రమం నిర్వ హించారు. ఎక్స్‌పోర్టు ప్రామిషన్ సంయుక్త సంచాలకులు ఎగుమతులకు గల అవకాశాలను, వాటిని అందిపుచ్చుకునే విధానాన్ని వివరించారు. జి.రఘునాధబాబు ఎఫ్ఐఈఓ ఎగుమతిదారులకు అందించు సేవలు తెలియజేసారు. ఎగుమతిదారులు, పారిశ్రామిక వేత్తల సందేహాలను నివృత్తి చేసి, వారి సలహాలు, సూచనలు జిల్లా ఎగుమతుల ప్రణాళికలో పొందుపరుస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రామిషన్ సంయుక్త సంచాలకులు జిఎస్ రావు, జిల్లా పరిశ్రమల అధికారికి వి. ఆదిశేషు, ఎఫ్ ఐ ఈ ఓ సహాయ సంచాలకు జి. రఘునాధ బాబు, జిల్లాలోని ఆక్వా, కొబ్బరి పీచు పరిశ్రమలు, నరసాపురం లేస్ తయారీదారులు పాల్గొన్నారు.

148 మందికి ఉచిత బస్సు పాసులు

విశాలాంధ్ర - ఉంగుటూరు: ఉంగుటూరు మండలం బాదంపూడి హై స్కూల్లో 148 మంది విద్యార్థులకు మంగళవారం తాడేపల్లిగూడెం ఏపీఎస్ఆర్టీసీ సిబ్బంది ఉచిత బస్సు పాసులు పంపిణీ చేశారు. గ్రామ ఉప సర్పంచ్

దాసరి అప్పన్న సహకారంతో ఈ పాసులు అంద జేశారు. దాసరి అప్పన్నని ఆర్టీసీ వారు సన్మానించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచి కంకట పద్మలీలా, ఎంపీపీ గంటా శ్రీలక్ష్మి, జడ్పిటిసి జయలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

బావిలోపడి వ్యక్తిమృతి

విశాలాంధ్ర - లింగపాలెం : ధర్మాజీగూడెంలో రాసూరి శ్యాం(39) బావిలోపడి మృతి చెందిన సంఘటన మంగళవారం జరిగింది. బావిలోపడిన శ్యాంను స్థానికులు బయటకు తీశారు. అప్పటికే మృతి చెందినట్టు గుర్తించారు. ఈసంఘటనపై గ్రామ రెవెన్యూ అధికారి పోలీసులకు సమాచారం ఇచ్చారు. దీనిపై ధర్మాజీగూడెం పోలీస్‌స్టేషన్‌లో కేసునమోదు చేశారు. మృతునికి భార్య, పిల్లలు ఉన్నారు. ఈ సంఘటనకు సంబంధించి దర్యాప్తు జరుగుతుందని, పూర్తి వివరాలు తెలియాల్సి ఉందని పోలీసులు తెలిపారు.

17న అనంతపురంలో ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర సదస్సు

విశాలాంధ్ర-ఏలూరు: ఈనెల 17న అనంతపురంలో ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం (బికేఎంయు) రాష్ట్ర సదస్సు జరుగుతుందని బికేఎంయు ఏలూరు జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు బండి వెంకటేశ్వరరావు, కుంచే వసంతరావు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. రాష్ట్రంలో కరువు పరిస్థితులను అధిగమించేందుకు, వలసల నివారణకు ఉపాధి హామీ పనులు తక్షణమే ప్రారంభించాలని కోరుతూ ఈ సదస్సు జరుగుతుందన్నారు. రాష్ట్రవ్యాప్తంగా అనావృష్టి కారణంగా ఈ ఏడాది తీవ్ర కరువు పరిస్థితులు ఏర్పడ్డాయని వారు తెలిపారు.

రాయలసీమతో పాటు ప్రకాశం, ఉత్తరాంధ్ర జిల్లాలలో అత్యంత దారుణంగా కరువు ఏర్పడిందని, కరువు నుండి పేదలను వ్యవసాయ కూలీలను రైతులను విముక్తి చేసి వలసలు ఆపడానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఏమాత్రం చర్యలు తీసుకోవడం లేదని పేర్కొన్నారు. రాష్ట్రంలో ఏర్పడ్డ తీవ్ర దుర్భిక్ష పరిస్థితుల నుండి పేదలను వ్యవసాయ కూలీలను రైతులను ఆదుకోవాలని డిమాండ్ చేస్తూ ఈనెల 17వ తేదీన అనంతపురం నగరంలో బి కే ఎం యు ఆధ్వర్యంలో రాష్ట్ర సదస్సు జరుగుతుందని తెలిపారు. ఈ సదస్సుకు వ్యవసాయ కూలీలు, పేదలు, రైతులు చేతి వృత్తుల పాల్గొనాలని విజ్ఞప్తి చేశారు.

పలగాని మణి మృతి

- పర్వతాపురంలో విషాదఛాయలు

విశాలాంధ్ర - చాట్రాయి : పర్వతాపురం గ్రామపంచాయతీ ఒకటో వార్డు సభ్యురాలు పలగాని మణి మృతి చెందడంతో పర్వతాపురం గ్రామంలో విషాదఛాయలు అలముకున్నాయి. చిన్నంపేట సిద్ధార్థ హైస్కూల్ అధినేత పలగాని శ్రీనివాసరావు సతీమణి పలగాని నాగమణి గత రెండు సంవత్సరాల నుండి క్యాన్సర్ వ్యాధితో బాధపడుతున్నారు. మంగళవారం

మధ్యాహ్నం ఆమె తుది శ్వాస విడిచారు. మండలంలోని పర్వతాపురం గ్రామంలో వారి నివాసానికి భౌతికకాయాన్ని తీసుకురావడంతో గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున తరలివచ్చారు. పర్వాతాపురంలో విషాదఛాయలు అలముకున్నాయి. పరిసర ప్రాంతాల ప్రజలు సిద్ధార్థ స్కూల్ విద్యార్థుల తల్లిదండ్రులు పెద్ద ఎత్తున తరలివచ్చారు. ఏపీ కోఆపరేటివ్ యూనియన్ చైర్మన్ దేశి రెడ్డి రాఘవరెడ్డి, విస్సన్నపేట సిద్ధార్థ విద్యాసంస్థల డైరెక్టర్ మేడా హర్షకుమార్, వైసీపీ చాట్రాయి మండల అధ్యక్షులు మిద్దె బాలకృష్ణ, పర్వతాపురం సర్పంచ్ మిద్దే శివాజీ, కోటపాడు సర్పంచ్ పరసా సత్యనారాయణ, సిపిఎం మండల నాయకులు కొమ్ము ఆనందం, ముసునూరు జడ్పిటిసి ప్రతాప్, పలు ప్రైవేట్ విద్యాసంస్థల అధినేతలు ఆమె భౌతికకాయం వద్ద సంతాపాన్ని తెలిపారు.

మానసిక వికలాంగులకు న్యాయ సహాయం

విశాలాంధ్ర-ఏలూరు: మానసిక వికలాంగులకు న్యాయ సహాయం అందిస్తామని జిల్లా న్యాయ సేవాధికారి సంస్థ కార్యదర్శి కేకేవి బుల్లి కృష్ణ తెలిపారు. ప్రపంచ మానసిక వికలాంగుల దినోత్సవం సందర్భంగా మంగళవారం స్థానిక తంగెళ్ళమూడి సెంటర్లోని మిషనరీ ఆఫ్ చారిటీ హోంలో మానసిక వికలాంగుల గృహాన్ని బుల్లి కృష్ణ సందర్శించారు. ఈ హోంలో అందుతున్న సౌకర్యాలను పరిశీలిం చారు. యాజమాన్యంతో మాట్లాడుతూ వారికి అందుబాటులో ఉన్న వైద్య సదుపాయాలు రక్షణ సదుపాయాలు తదితర అంశాల పైన చర్చించారు. మానసిక వికలాంగులను వ్యక్తిగతంగా పరిశీలించారు. ప్యానల్ లాయర్ పి. వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్ చార్జీల పెంపుపై
సీపీఐ దశలవారీ ఆందోళన

పశ్చిమగోదావరి జిల్లా కార్యదర్శి కోనాల భీమారావు

విశాలాంధ్ర-పెంటపాడు: విద్యుత్తు చార్జీల పెంపుపై సీపీఐ దశల వారి ఆందోళనలు చేపడుతుందని సీపీఐ పశ్చిమగోదావరి జిల్లా కార్యదర్శి కోనాల భీమారావు తెలిపారు. మంగళవారం ఆకుతీగపాడు గ్రామంలో సీపీఐనాయకులు వంక అప్పారావు అధ్యక్షతన పెంటపాడు మండల సీపీఐ సమితి సమావేశం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సిఎం కోనాల భీమారావు పాల్గొన్నారు. 2014 లో అధికారంలోకి వచ్చిన జగన్ ప్రభుత్వం విద్యుత్ చార్జీలు పెంచబోనని చెప్పి నేడు సామాన్య ప్రజలపై విద్యుత్ చార్జీలను అధికంగా పెంచి వారి నడ్డి విరిచారన్నారు. పెరిగిన విద్యుత్ చార్జీలకు వ్యతిరేకంగా వామపక్షాల ఆధ్వర్యంలో ఈనెల 9వ తేదీ నుండి 15 వరకు ఇంటింటికి వెళ్లి కరపత్రాలు అందించి జగన్ ప్రభుత్వం విద్యుత్ చార్జీలు అధికంగా పెంచి ప్రజలను ఏ విధంగా మోసపుచ్చిందో సీపీఐ కార్యకర్తలకు తెలియజేయాలని పిలుపునిచ్చారు. రాష్ట్రం మొత్తం మీద పెంచిన విద్యుత్ చార్జీలు రూపంలో రూ.50 వేల కోట్లు జగన్ ప్రభుత్వం సంపాదించిందన్నారు. సీపీఐ పెంటపాడు మండల కార్యదర్శి కళింగ లక్ష్మణ రావు, కొనతల నాగరాజు, దిద్దే నాగేశ్వరరావు, ఎం పోతురాజు, చింతాడి ఫ్రాన్సిస్, ఆర్. నాగేశ్వరరావు, సిహెచ్ రాజు తదితరులు పాల్గొన్నారు.

ప్రధానమంత్రి సురక్షిత మాతృత్వ అభియాన్ వినియోగించుకోవాలి

విశాలాంధ్ర - గణపవరం: గణపవరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్యాధికారులు డాక్టర్ సంతోష్ నాయుడు, డాక్టర్ కిరణ్మయి ఆధ్వర్యంలో ప్రధానమంత్రి సురక్షిత మాతృత్వ అభియాన్

కార్యక్రమం గణపవరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో నిర్వహించారు.అన్ని సచివాలయాలు నుండి వచ్చిన మొదట రెండవ కాన్పు గర్భిణీలను వైద్యాధికారులు 69 మందిని పరీక్షించి మందులు ఉచితంగా అందజేశారు. ప్రతి గర్భిణీ తప్పని సరిగా 4 సార్లు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం గణపవరంలో పరీక్షలు చేయించు కోవాలని మంచి పోషక విలువలుకలిగిన ఆహార పదార్థాలను తీసుకోవాలని, ఐరన్ మాత్రలు, కాల్షియం బిళ్లలు ,వాడాలని ప్రభుత్వ ఆసు పత్రిలో సాధారణ ప్రసవం చేసుకోవాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో సిహెచ్ఓ జె విల్సన్ బాబు, హెచ్ వి పద్మజ, ఏఎన్ఎం యు ఎస్తేరుమేరీ, ఆరోగ్య కార్యకర్తలు ఎం ఎస్ యోహాన్, ఎం నన్నయ్య, ఎ. కృష్ణ, గేదల శ్రీనివాస్, పరిమళ, ఆశ కార్యకర్తలు, గర్భిణీ స్త్రీలు, ఐసిడిఎస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ప్రారంభానికి నోచుకోని పశువుల ఆసుపత్రి

విశాలాంధ్ర-కొయ్యలగూడెం : మండలంలో బయ్యనగూడెం గ్రామంలో పశువుల ఆసుపత్రి భవన నిర్మాణం పూర్తయినప్పటికీ, ప్రారంభం కాకపోవడంతో పశువుల ఆసుపత్రి సేవలను స్థానిక ఎస్సీ కాలనీలో శిథిలమైపోయి ఉన్న పాత ప్రభుత్వ పాఠశాల ఆవరణలో కొనసాగిస్తున్నారు.

ఎన్ఆర్ఈజీఎస్ నిధులతో, వ్యవసాయ మార్కెట్ నిధులతో, సుమారు 25 లక్షల రూపాయలతో నిర్మించిన పశువుల ఆసుపత్రి నెలలు గడుస్తున్నా భవన నిర్మాణం ఇంకా ప్రారంభానికి నోచుకోలేదు. బయ్యనగూడెం గ్రామంలో నూతనంగా నిర్మించిన పశువుల ఆసుపత్రి ప్రారంభమైతే బయ్యనగూడెం గ్రామం దగ్గరలో ఉన్న సరిపల్లి, వంగబొత్తప్ప గూడెం, ధర్మారావుపేట, వేదాంతపురం, రామానుజపురం, నరసన్న పాలెం, సీతంపేట, గ్రామాలతో కలుపుకుని జంగారెడ్డిగూడెం మండలంలో గల తిరుమలాపురం, కేతవరం,కొత్తగూడెం, గ్రామాల రైతులకు చెందిన పశువులను, మూగజీవాలను, ఈ ఆసుపత్రికి తీసుకువచ్చివైద్య పరీక్షలు నిర్వహించుకుంటూ ఉంటారు. పశువుల ఆసుపత్రి భవనం ప్రారంభిస్తే గ్రామం చుట్టూ ఉన్న వివిధ గ్రామాల రైతుల పశువులకు లబ్ది చేకూరుతుందని ఆయా గ్రామాల రైతులు ఆసుపత్రి భవన ప్రారంభం కోసం ఎదురుచూస్తున్నారు.

మహిళ హత్య

విశాలాంధ్ర - గణపవరం: గణపవరం మండలం అప్పన్నపేట గ్రామస్థుడు తోట వెంకటేశ్వరరావు భార్య తోట రమాదేవి అలియాస్ రమా (55) హత్యకు గురైనట్లు గణపవరం ఎస్ఐ వేముల వెంకటేశ్వరరావు మంగళవారం తెలిపారు.

ఆయన తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. తోట వెంకటేశ్వరరావు, మృతురాలు రమాదేవితో సుమారు 20 సంవత్సరముల నుండి సహజీవనం చేస్తున్నాడు. వీరి ఇద్దరికీ కూడా ఇది వరకే వేరే వారితో వివాహాలు అయ్యాయి. సుమారు మూడు సంవత్సరముల క్రితం తోట వెంకటేశ్వరరావు మొదటి భార్య నాంచారమ్మ వెంకటేశ్వరరావు వద్దకు వచ్చింది. అప్పటినుంచి తోట రమా, తోట వెంకటేశ్వరరావు నాంచారమ్మలు గొడవలు పడుతున్నారు. ప్రస్తుతం నివసిస్తున్న ఇల్లు గురించి ఎక్కువగా గొడవ పడుతున్నారు. మంగళవారం తోట వెంకటేశ్వరరావు, తోట రమా గొడవ పడ్డారు. తోట వెంకటేశ్వరరావు రమాదేవిని పచ్చడి బండతో తలపై బలంగా కొట్టడతో తలపగిలి రక్తపు మడుగులో స్పృహ లేకుండా పడిపోయినట్లు ఎస్సై తెలిపారు. విషయం గణపవరం పోలీసు వారికి తెలిసి అప్పన్నపేట సంఘటన స్థలానికి చేరి కొనఊపిరితో ఉన్న తోట రమా దేవిని తాడేపల్లిగూడెం ప్రభుత్వ హాస్పటల్ కు తీసుకుని వెళ్ళగా అప్పటికే ఆమె మృతి చెందిందని వైద్యులు తెలిపారు. సంఘటన స్థలానికి పశ్చిమగోదావరి జిల్లా ఎస్పి యు. రవి ప్రకాష్ , తాడేపల్లిగూడెం రూరల్ సీఐ ఎస్ వి.వి ఎస్ మూర్తి వచ్చి వివరాలు అడిగి తెలుసుకున్నారు. కేసును తాడేపల్లిగూడెం రూరల్ ఇన్స్పెక్టర్ ఎస్ వి వి ఎస్ మూర్తి దర్యాప్తు చేస్తున్నారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం తాడేపల్లిగూడెం ఏరియా ఆసుపత్రికి పంపినట్లు తెలిపారు.

ప్రజారోగ్య పరిరక్షణే ధ్యేయం

విశాలాంధ్ర-టి నరసాపురం: ప్రజారోగ్య పరిరక్షణే ధ్యేయంగా జగనన్న ఆరోగ్య సురక్ష నిర్వహిస్తు న్నట్లు జంగారెడ్డిగూడెం డిఎల్‌పిఓ ఎండి రజావుల్లా తెలిపారు. మర్రిగూడెం గిరిజన బాలికల ఆశ్రమ పాఠశాలలో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన

మాట్లాడుతూ జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో డెంగీ,, మలేరియా, బీపీ, షుగర్ వంటి 9 రకాల రక్త పరీక్షలు నిర్వహించి 150 రకాల మందులు ఉచితంగా పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. కంటి పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి కళ్ళ జోళ్ళు, ఆపరేషన్ల కొరకు సిఫార్సు చేసినట్లు ఆయన తెలిపారు. పేద కుటుంబాలకు జగనన్న ఆరోగ్య సురక్ష వరం లాంటిది అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ డి లక్ష్మి వెంకటేశ్వరరావు,సర్పంచ్ సోయం బిందు,ఎంపిడీఓ మంగాకుమారి, ఎంఇఓ కళ్యాణి, అంగన్వాడీ సూపర్ వైజర్ లక్ష్మి, కురసం నిరీక్షణ రావు, పంచాయతీ కార్యదర్శి నాగ లక్ష్మి, మండల వైద్యాధికారులు ఫణీంద్ర బాబు, ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

రైతు భరోసా కేంద్రం ప్రారంభం

విశాలాంధ్ర-జీలుగుమిల్లి: మండలంలోని స్వర్ణవారిగూడెం సచివాలయ పరిధిలో మంగళవారం గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం సందర్భంగా పోలవరం శాసనసభ్యులు తెల్లం బాలరాజు రైతు భరోసా కేంద్రం ప్రారంభించి సీసీ రోడ్లకు శంకు స్థాపన చేశారు. అనంతరం బాలరాజు మాట్లాడుతూ ముఖ్య

మంత్రి జగన్ ప్రజల కోసం అనేక సంక్షేమ కార్యక్రమాలు చేపడుతున్నారన్నారు. సంక్షేమ పథకాలు ఎలా అందుతున్నాయని ప్రజలను అడిగి తెలుసుకున్నారు. అర్హత ఉన్న ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందజేసినట్లు తెలిపారు. లబ్ధిదారులకు జలకళ మోటార్లను పంపిణీ చేశారు. అభివృద్ధిని చూసి రాబోయే ఎన్నికలలో మళ్లీ వైసీపీ ప్రభుత్వానికి అధికారం అందించాలని ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ కొరస పోచమ్మ, జెడ్పీటీసీ మల్లం వసంతరావు,వైస్ ఎంపీపీ సోమ గాని శ్రీనివాసరావు, సర్పంచ్ ఎస్ వెంకటేశ్వరరావు,మండల కన్వీనర్ చందా ప్రసాద్, సొసైటీ అధ్యక్షులు బోధ శ్రీనివాసరెడ్డి, ఎంపీటీసీలు మొడియం వెంకటలక్ష్మి, సున్నం సురేష్ ,సీనియర్ నాయకులు గూడవల్లి శ్రీనివాసరావు, చాత్రాతి భవాని శేఖర్, కొఠారి వీర రాఘవులు, వివిధ శాఖల మండల అధికారులు, సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు పాల్గొన్నారు.

రోజా విమర్శలు అర్ధరహితం

విశాలాంధ్ర -భీమవరం: చంద్రబాబు చేసిన అభివృద్ధి ప్రపంచానికంతటికి తెలుసని జిల్లా తెలుగు మహిళ అధ్యక్షురాలు, ఏపీ మహిళా కమిషన్ మాజీ సభ్యురాలు డాక్టర్ సిరిగినీడి రాజ్యలక్ష్మి అన్నారు. చంద్రబాబు అక్రమ అరెస్టును నిరసిస్తూ భీమవరంలో నిర్వహిస్తున్న నిరాహారదీక్ష శిబిరాన్ని

మంగళవారం రాజ్యలక్ష్మి సందర్శించి మాట్లాడుతూ రాష్ట్ర పర్యాటక శాఖ మంత్రిగా రోజా ఏమి అభివృద్ధి చేశారని టిటిడి సిగ్గులేని రాజకీయాలకు నిదర్శనమన్నారు. ది కార్యక్రమంలో తెలుగు మహిళా రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి మాదాసు కనకదుర్గ, జిల్లా మహిళా ఉపాధ్యక్షురాలు సయ్యద్ నసీమాబేగం, జిల్లా కార్యదర్శి ఉప్పలపాటి లక్ష్మి, వీరవాసరం మండలం మహిళా అధ్యక్షురాలు రొంగల కృష్ణవేణి, భీమవరం పట్టణ మహిళా అధ్యక్షురాలు ఎండి షబీనా, కార్యదర్శి గంధం రాధ, బి.పద్మ తదితరులు పాల్గొన్నారు.

ముత్యాలమ్మ అమ్మవారి ఆలయ నూతన నిర్మాణం

విశాలాంధ్ర-కొయ్యలగూడెం : బయ్యన్నగూడెం గ్రామంలో రామకోనేరు వద్ద వేంచేసి ఉన్న శ్రీశ్రీశ్రీ ముత్యాలమ్మ అమ్మవారి ఆలయ నూతన నిర్మాణం చేపడుతున్నట్లు ఆలయ కమిటీ సభ్యులు పేర్కొన్నారు. గ్రామంలో

ఉన్న శ్రీ కోదండరామ ఆలయం వద్ద శంకుస్థాప మహోత్సవ ఆహ్వాన పత్రికను గ్రామ పెద్దలు, కమిటీ సభ్యులు, ఆవిష్కరించారు. నూతన ఆలయ శంకుస్థాపన మహోత్సవంలో ప్రతి ఒక్కరు పాల్గొవాలని కమిటీ సభ్యులు పేర్కొన్నారు.

చంద్రబాబు విడుదల కోరుతూ పూజలు

విశాలాంధ్ర - ముదినేపల్లి : తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు , మాజీ సీఎం చంద్రబాబు నాయుడు త్వరగా రిమాండ్ నుండి విడుదల కోరుతూ టిడిపి శ్రేణులు ఆలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. మండలంలోని వడాలి శ్రీ సుభద్ర బలరామ సహిత శ్రీ జగన్నాథస్వామి వారి దేవస్థానంలో మాజీ ఎంపీపీ

వీరమల్లు నరసింహారావు , మాజీ పిఏసీఎస్ అధ్యక్షులు వీరమల్లు వెంకట సత్యనారాయణ టిడిపి శ్రేణులతో కలిసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 14 ఏళ్లు సీఎం గా చేసి రాష్ట్రాన్ని అన్ని విధాల అభివృద్ధి చేసి 74 సంవత్సరాల వయసులో ఉన్న చంద్రబాబును అరెస్టు చేసి జైల్లో పెట్టడం ఎలాంటి ఆధారాలు లేని వ్యక్తిని రాజకీయ కక్షతో ఈ పని చేసిన ప్రభుత్వానికి గుణపాఠం చెప్పే రోజులు దగ్గర పడ్డాయన్నారు. ఈ కార్యక్రమంలో కొడాలి వినోద్, రాష్ట్ర తెలుగు రైతు కార్యదర్శి చలసాని జగన్మోహన్రావు, పోసిన పాండురంగారావు, కొత్తూరు విఠల్, బొంగు రవికుమార్, పంతగాని సురేష్, గురువు సుబ్రహ్మణ్యం తదితరులు పాల్గొన్నారు. నియోజకవర్గ యువ నాయకులు కొడాలి వినోద్ ఆధ్వర్యంలో మసీద్ , చర్చిలలో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు.

ఘనంగా ఆంగ్ల రచయిత నారాయణ్ జయంతి

విశాలాంధ్ర - గణపవరం: విఖ్యాత ఆంగ్ల రచయిత ఆర్ కె నారాయణ్ భారతీయ ఆంగ్ల సాహిత్యానికి అంతర్జాతీయ గుర్తింపు తెచ్చిన నారాయణ్ గొప్ప వ్యక్తిని గణపవరం శ్రీ చింతలపాటి వరప్రసాద్ మూర్తి రాజు ప్రభుత్వ డిగ్రీ కళాశాల

ప్రిన్సిపాల్ డాక్టర్ పాకలపాటి నిర్మల కుమారి అన్నారు. మంగళవారం నారాయణ్ జయంతిని కళాశాల ఆంగ్ల విభాగం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ప్రిన్సిపల్ అధ్యక్షత వహించి మాట్లాడుతూ నారాయణ్ రచనలలో "మాల్గుడి డేస్" బహుళ ప్రజాదరణ పొందిందని ప్రతి ఒక్కరూ ఈ టీవీ సీరియల్‌ను చూడాలని ఆమె కోరారు. ఆంగ్ల అధ్యాపకులు డాక్టర్ టి .అక్కిరాజు, విద్యార్థులు స్వరూప, దీపిక, ప్రతిమ, కుమారి, అంజిబాబు, నారాయణ్ గురించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు అధ్యాపకులు పాల్గొన్నారు.

చంద్రబాబుపై అక్రమ కేసులు ఎత్తివేయాలి

విశాలాంధ్ర-ఉండి: తెదేపా జాతీయ అధ్యక్షులు మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబుపై పెట్టిన అక్రమ కేసులను ఎత్తివేయాలని, నిర్దోషిగా బయటకు రావాలని కోరుతూ తెలుగు యువత ఆధ్వర్యంలో మంగళవారం ఉండి పెద్ద వంతెన సెంటర్లో ఉన్న పంచముఖ ఆంజనేయ స్వామి గుడి వద్ద 101 కొబ్బరికాయలు కొట్టి

నిరసన తెలియజేశారు. ఈ సందర్భంగా తెదేపా రాష్ట్ర కార్యనిర్వహణ కార్యదర్శి పొత్తూరి వెంకటేశ్వరరాజు, టిడిపి ఉండి మండల అధ్యక్షులు కరిమెరక నాగరాజు, తెలుగు యువత నాయకులు చెన్నం శెట్టి హరి నాయుడు మాట్లాడుతూ చంద్రబాబుపై ప్రభుత్వం అక్రమ కేసులు బనా యించి బురదజల్లే ప్రయత్నం చేస్తుందని దీనిని ప్రజలు నమ్మే పరిస్థితుల్లో లేరని వారన్నారు. ఈ కార్యక్రమంలో కన్నెగంటి రూత్ కళ, కిన్నెర వెంకన్న, గురుపుబెల్లి సత్యనారాయణ, కాగిత బుజ్జి, గంధం బుజ్జి, గురుగు బెల్లి బాబురావు, కొత్త కోట నాని, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, తదితరులు పాల్గొన్నారు.

హెల్త్ సెంటర్ పరిశీలన

విశాలాంధ్ర-ఆకివీడు : మండలంలోని దుంపగడప హెల్త్ సెంటర్‌ను మంగళవారం నేషనల్ క్వాలిటీ ఏసురెన్స్ స్టాండర్డ్స్ నేషనల్ కమిటీ సభ్యులు డి ప్రదీప్ కుమార్ చౌదరి, డాక్టర్ రామన్ స్వాతి వామన్ లు హెల్త్ సెంటర్ కు విచ్చేశారు . ఈ

సందర్భంగా వారు హెల్త్ సిబ్బందితో ప్రత్యేకంగా మాట్లాడి హెల్త్ సెంటర్లో పరిసర ప్రాంతాలను పరికరాలను క్షుణ్ణంగా పరిశీలించారు . ఈ సందర్భంగా పెదకాపవరం పీ.హెచ్.సి వైద్యులు డాక్టర్ మెహర్ నుషా బేగం మాట్లాడుతూ ఈ పరిశీలన వలన మన పరిధిలోని హెల్త్ సెంటర్లు నేషనల్ క్వాలిటీ ఏసురెన్స్ స్టాండర్డ్స్ కు ఎంపిక అయితే కేంద్ర ప్రభుత్వం నుండి నిధులు మంజూరై మరింత అభివృద్ధి చెందుతుందని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో హాస్పటల్ స్థల చింతలపాటి సీతారామరాజు తో పాటు హెల్త్ సిబ్బంది పాల్గొన్నారు.

జగన్ మాయల మరాఠీ

విశాలాంధ్ర-ఏలూరు: తాను లండన్‌లో ఉన్నప్పుడు చంద్రబాబును పోలీసులు అరెస్టు చేశారని దొంగ మాటలు చెబుతున్న మాయల మరాఠీ జగన్ పోలీసు వ్యవస్థ ప్రభుత్వం చేతుల్లో లేదని ఒప్పుకుంటారా అని ఏలూరు అసెంబ్లీ నియోజకవర్గ టిడిపి

ఇన్‌చార్జి బడేటి చంటి ప్రశ్నించారు. టిడిపి అధినేత, మాజీ ముఖ్య మంత్రి చంద్రబాబు అక్రమ అరెస్టుకు నిరసనగా ఏలూరు చేపల తూము సెంటర్లో నిర్వహిస్తున్న రిలే నిరాహార దీక్షలు మంగళవారం నాటికి 29వ రోజుకు చేరుకున్నాయి. ఇప్పటివరకు దీక్షలు విజయవంతంగా కొనసాగినందుకు కొత్తపేట లోని అవిముక్తేశ్వర స్వామి ఆలయంలో బడేటి చంటి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం దీక్షా శిబిరం వద్ద ఆయన మాట్లాడుతూ ఫ్యాక్షన్ రాజకీయాలకు కేరాఫ్ అడ్రస్ గా మారిన జగన్ రెడ్డి ప్రతిపక్షనేత చంద్రబాబును దొంగచాటుగా అరెస్ట్ చేయించి, ఇప్పుడు వ్యంగ్యంగా మాట్లాడటం ఆయన అహంకారానికి నిదర్శమని మండిపడ్డారు. ఈ కార్యక్రమం లో టీడీపీ ఏలూరు జిల్లా కార్యాలయ కార్యదర్శి పాలి ప్రసాద్, టిడిపి రాష్ట్ర కార్యదర్శి దాసరి ఆంజనేయులు, ఎస్సీ సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షులు జాలా బాలాజీ, మాజీ డిప్యూటీ మేయర్లు చోడే వెంకటరత్నం, నెరుసు గంగరాజు, జూట్ మిల్ శీను,క్లస్టర్ ఇన్‌చార్జిలు, డివిజన్ ఇన్‌చార్జిలు, టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

నిర్దేశించిన పనులు వేగవంతం చేయాలి

విశాలాంధ్ర - ముదినేపల్లి : సచివాలయ సిబ్బంది, అధికారులకు ప్రభుత్వం నిర్దేశించిన పనులు వేగవంతం చేయాలని ఏలూరు జిల్లా పంచాయతీ అధికారి టి విశ్వనాథ శ్రీనివాస్ ఆదేశించారు. ముదినేపల్లి

సచివాలయాన్ని ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన ప్రభుత్వం గ్రామపంచాయతీలలో స్వామీత్వ సర్వే, ఇంటి పన్నులు వసూలు , జగనన్న ఆరోగ్య సురక్ష, నగదు రహిత లావాదేవీలు , జగనన్న స్వచ్ఛ సంకల్పం , పంచాయితీ పనితీరు , సిబ్బంది హాజరు తదితర అంశాలపై పరిశీలించారు.సిబ్బందికి తగు సూచనలు చేశారు.పనితీరుపై నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవన్నారు.ఈకార్యక్రమంలో ఈవో పిఆర్డి దూలం లక్ష్మీనారాయణ , కార్యదర్శి వై శ్యాంసుందర్ , సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

అందరికీ ఆరోగ్యం జగనన్న ఆరోగ్య సురక్ష ధ్యేయం

విశాలాంధ్ర - పాలకొల్లు : పాలకొల్లు మండలం దిగమర్రు గ్రామంలో అందరికి సంపూర్ణ ఆరోగ్యం అందించాలనే ఉద్దేశ్యంతో శ్రీకారం చుట్టిన జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం మంగళవారం జరిగింది. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాలకొల్లు నియోజకవర్గ వైయస్సార్సీపి ఇంచార్జ్ గుడాల గోపి పాల్గొన్నారు. ఆయన మాట్లాడుతూ పేద ప్రజల ఆరోగ్యం పట్ల ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ వహిస్తోందన్నారు. ప్రతి ఒక్కరూ జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో భాగంగా ప్రజల సమస్యలను అడిగి రాబోయే కాలంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీని ఆశీర్వదించాలని కోరారు. రాష్ట్ర ఎస్సీ కమిషన్ సభ్యులు ఆనంద్ ప్రకాష్, మాజీ డీసీఎంఎస్ చైర్మన్ యడ్ల తాతాజీ, జడ్పిటిసి నడపన గోవిందరాజులు నాయుడు, ఎంపీపీ చిట్టూరి కనకలక్ష్మి ఏడుకొండలు, పాలకొల్లు మండల కన్వీనర్ మైలాబత్తుల మైఖేల్ రాజు, సర్పంచ్ రాపాక నగేష్ కరుణాకర్, గ్రామ కమిటీ అధ్యక్షులు కొండేటి మల్లికార్జున రావు, సొసైటీ అధ్యక్షులు రాపాక సన్ని బాబు, సచివాలయం కన్వీనర్ ఇంజేటి కొండలరాయుడు, జే సి ఎస్ కన్వీనర్ ఆర్యపల్లి రాఘవులు, చేనేత సొసైటీ అధ్యక్షులు పడమటి కోట వెంకటస్వామి నాయకులు కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.

చంద్రబాబు విడుదల కోరుతూ పూజలు

విశాలాంధ్ర-జంగారెడ్డిగూడెం : మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడును అక్రమంగా, తప్పుడు కేసులు పెట్టి కక్ష పూరితంగా అరెస్టు చేశారని టీడీపీ పట్టణ అధ్యక్షుడు రావూరి కృష్ణ అన్నారు. మంగళవారం మండలంలోని గురవాయిగూడెం లో వేంచేసి యున్న శ్రీ మద్ది ఆంజనేయస్వామిని దర్శించుకునే చంద్రబాబు నాయుడు త్వరగా విడుదల కావాలని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా రావూరి కృష్ణ మాట్లాడుతూ చంద్రబాబు నాయుడు ఏ తప్పూ చేయలేదని,త్వరలోనే ఆయన జైలు నుండి కడిగిన ముత్యంలా వచ్చి ప్రజాక్షేత్రంలో తిరుగుతారని ఆశాభావం వ్యక్తంచేశారు. నియోజకవర్గ టిడిపి నాయకులు బొమ్మాజి అనీల్ మాట్లాడుతూ 73 ఏళ్ళ వయస్సులో తమ నాయకుడు చంద్రబాబు ను హింసిస్తున్నారని, 14 సంవత్సరాలు ముఖ్యమంత్రిగా రాష్ట్రాన్ని ప్రగతి పథంలో నడిపించి, ఎన్నో పరిశ్రమలను తీసుకు వచ్చి,ఎంతో మంది యువతకు ఉద్యోగ,ఉపాధిఅవకాశాలు కల్పించిన వ్యక్తిని ఇలా చేయడం సరికాదన్నారు.ఈకార్యక్రమంలో టీడీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి దాసరి శేషు,కొండ్రెడ్డి కిషోర్,ఆకుమర్తి రామారావు,చిట్టిబోయిన రామలింగేశ్వరావు,బొబ్బర రాజ్ పాల్,చిత్రోజు తాతాజీ,అల్లూరి రామకృష్ణ,తూటికుంట దుర్గారావు,కోనేటి చంటి, గెడా సుబ్రహ్మణ్యం, అన్నపరెడ్డి గంగాధర్, పాకనాటి అంజిబాబు, చిలంకూరి బాబీ,కాసాని ప్రసాద్,పీసుపాటి అభిరామ్ పాల్గొన్నారు.

ఆకివీడులో భారీ చోరీ

తాళాలు వేసిన ఇంట్లో 44.5 కాసుల బంగారం, రూ 10 లక్షలు నగదు చోరీ

విశాలాంధ్ర-ఆకివీడు : ఆకివీడులో సోమవారం రాత్రి భారీ చోరీ జరిగింది. చేపల వ్యాపారి కొల్లిపర యుగంధర్ బాబు (కె.వి.ఆర్ బాబు) ఇంట్లో గుర్తు తెలియని వ్యక్తులు చొరబడి 44 .5 కాసుల బంగారు నగలు, రూ. 10 లక్షలు నగదు దోచుకుపోయారు. ఆకివీడు లోని రైల్వే స్టేషన్ క్యాబిన్ రోడ్ కు ఎదురుగా ఉన్న జె కె రాజు వీధిలో కె.వి.ఆర్ బాబు సొంత భవనంలో నివాసం ఉంటున్నారు. పై అంతస్తులో ఆయన తల్లిదండ్రులు ఉంటున్నారు. బాబు భార్య అనిత బంధువులకు ఆపరేషన్ చేయించడంతో సోమవారం సాయంత్రం విజయవాడకు వెళ్లారు. చేపల ప్యాకింగ్ పనిలో బాబు నిమగ్నమై రాత్రి 12 గంటలకు ఇంటికి వచ్చాడు. ఇంటి తాళాలు పగలగొట్టి తలుపులు దగ్గరకు వేసి ఉండడంతో ఒక్కసారిగా అవాక్కయ్యాడు. ఇంట్లోకి వెళ్లి చూడగా బీరువా తాళాలు పగలగొట్టి అందులోని వస్తువులు నగదు దొంగిలించినట్లు గుర్తించి పోలీసులకు సమాచారం ఇచ్చారు. ఇంటి వెనుక భాగం నుండి దుండగులు ప్రవేశించి ఉంటారని అనుమానిస్తున్నారు. సంఘటన స్థలాన్ని మంగళవారం ఉదయం జిల్లా ఎస్పీ రవి ప్రకాష్, డి.ఎస్.పి శ్రీనాథ్, ఆకివీడు సీఐ కెవివిఎన్ సత్యనారాయణ, ఎస్సై బత్తిన నాగబాబు పరిశీలించారు. కేసు నమోదు చేశారు. సంఘటన స్థలానికి క్లూస్ టీం, డాగ్ స్క్వాడ్ లు వచ్చి పరిశీలించాయి. తెలిసిన వారి పనే.. ఆకివీడులో రైల్వే క్యాబిన్ రోడ్లో జరిగిన చోరీ సంఘటన ఈ ప్రాంతంలో సంచలనం రేకెత్తించింది. భవనం పైన అంతస్తులో బిల్డింగు యజమాని తండ్రి ఉన్నప్పటికీ క్రింది అంతస్తులో చోరీ చేయడం అందరిని ఆశ్చర్యానికి గురిచేస్తుంది. వివరాలు అన్నీ తెలిసిన వారే చేసి ఉంటారని ప్రాథమిక నిర్ధారణకు వస్తున్నారు. ఈ దశలోనే దర్యాప్తు ప్రారంభించారు.

జగనన్న ఆరోగ్య సురక్షతో పేదలకు మెరుగైన వైద్యం

విశాలాంధ్ర- ఉంగుటూరు: ప్రతి పేదవాడికి జగనన్న ఆరోగ్య సురక్ష ద్వారా మెరుగైన వైద్యం అందుతుందని వైసీపీ జిల్లా వీవర్స్ సెల్ అధ్యక్షులు దొంతంశెట్టి సత్యనారాయణ అన్నారు. మంగళవారం ఉంగుటూరు హైస్కూల్లో జగనన్న సురక్ష కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన సభకు ఉంగుటూరు ఎంపీటీసీ సభ్యులు డాక్టర్ పెనుగొండ బాలకృష్ణ అధ్యక్షత వహించారు. ఒపీపీ గంటా శ్రీలక్ష్మి మాట్లాడుతూ జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం పేదవాడికి వరమన్నారు. ఇంటి వద్దకే వైద్యం చేసిన ఘనత ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికి దక్కిందన్నారు. జెడ్పీటీసీ సభ్యురాలు కొరిపల్లి జయలక్ష్మి మాట్లాడుతూ మెరుగైన వైద్య సేవలు అందాలనే వైసీపీ ప్రభుత్వం జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం ప్రవేశపెట్టిందన్నారు. మండల ప్రత్యేక అధికారి రమణ, తహసీల్దార్ ఏవి రమణారావు, గ్రామ సర్పంచ్ బండారు సింధు, ఈవోపీఆర్డి షేక్ సంసిద్దిన్, గ్రామ కార్యదర్శి కె.వి గిరిధర్ తదితరులు పాల్గొన్నారు. తొలుత వైద్యులు వర్మ, శ్రావణ రెడ్డి వచ్చిన వారికి వైద్య పరీక్షలు చేసి ఉచితంగా మందులు పంపిణీ చేశారు.

గ్రామ సచివాలయం ప్రారంభం

విశాలాంధ్ర-దేవరపల్లి : ప్రజల వద్దకు స్వచ్ఛమైన పరిపాలన అందించటం కోసమే గ్రామ సచివాలయ వ్యవస్థ ఏర్పాటు చేసినట్లు గోపాలపురం ఎమ్మెల్యే తలారి వెంకట స్వప్నం చేశారు.

దేవరపల్లి మండలం కురుకూరులో గ్రామ సచివాలయం రైతు భరోసా కేంద్రం హెల్త్ సెంటర్కు ఆయన ప్రారంభోత్సవం చేశారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే తలారి వెంకటరావు మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి పరిపాలన వికేంద్రీకరించడం కోసమే గ్రామంలో అన్ని ప్రభుత్వ కార్యాలయాలు ఒకే చోట ఉండేలా చర్యలు తీసుకున్నారని అన్నారు.రూ. 40 లక్షల వ్యయంతో గ్రామ సచివాలయం, రూ. 20 లక్షల వ్యయంతో రైతు భరోసా కేంద్రం, రూ. 18 లక్షల వ్యయంతో హెల్త్ సెంటర్కు ఆయన ప్రారంభోత్సవం చేశారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ జి. జనార్ధనరావు, సర్పంచ్ కొయ్యలమూడి అనంతలక్ష్మి, ఎంపీటీసీ కరుటూరి నిత్యానందం తదితరులు పాల్గొన్నారు.

చంద్రబాబు విడుదల కోరుతూ ప్రత్యేక ప్రార్ధనలు

విశాలాంధ్ర-గోకవరం : గోకవరం మండలం కృష్ణుని పాలెం పరిశుద్ధ దేవాలయంలో చంద్రబాబు పై పెట్టిన అక్రమ కేసులు తొలగిపోవాలని ఆయన సత్య శీలుడుగా బయటికి రావాలని కోరుతూ రాష్ట్ర తెలుగుదేశం పార్టీ

ఉపాధ్యక్షులు జ్యోతుల నెహ్రూ ఆధ్వర్యంలో అంతర్జాతీయ దైవ ప్రసంగకులు జుహాని హాలోనెన్, ప్రశాంత్ కుమార్(కన్నబాబు) ప్రభు ఆశీస్సులు కోరుతూ ప్రత్యేక ప్రార్థన నిర్వ హించారు. ఈ సందర్భంగా నెహ్రూ మాట్లాడుతూ రాష్ట్ర టిడిపి ఆదేశాల మేనకు సర్వమత ప్రార్థనలు చేస్తున్నామని అందులో భాగంగా కృష్ణుని పాలెం పరిశుద్ధ దేవాలయంలో ప్రత్యేక ప్రార్థన నిర్వహించామన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్వీఎస్ అప్పలరాజు, మంగ రౌతు రామకృష్ణ, మారిశెట్టి భద్రం, అడపా భరత్ కుమార్, పాలూరి బోసు బాబు, ఉంగరాల రాము, అడబాల వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

చంద్రబాబు విడుదల కోరుతూ మసీదులో ప్రార్థనలు

విశాలాంధ్ర - అమలాపురం : జాతీయ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టును ఖండిస్తూ చంద్రబాబు నాయుడు ఆయురారోగ్యాలతో ఉండాలని అమలాపురం మొల్ల ముస్తఫా మస్జిద్‌లో

తెలుగుదేశం పార్టీ నాయకులు అయితా బత్తుల ఆనందరావు, మెట్ల రమణబాబు, అల్లాడ స్వామినాయుడు, పెచ్చేట్టి చంద్రమౌళి, పెచ్చేట్టి విజయలక్ష్మి, బొర్రా ఈశ్వరావు, సయ్యపరాజు సత్తిబాబు రాజు, తిక్కిరెడ్డి నేతాజీ, పోలమూరి ధర్మపాల్, బత్తుల ప్రసాద్, ముస్లిం మైనార్టీ సెల్ నాయకులు, ఇమామ్ తదితరులు ప్రార్థనలు చేశారు.

చంద్రబాబు విడుదల కోరుతూ ప్రార్థనలు

విశాలాంధ్ర - అయినవిల్లి : తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నిర్దోషిగా విడుదల కావాలని కోరుతూ అయినవిల్లిలంక బ్రదర్న్ చర్చిలో మంగళవారం ప్రత్యేక ప్రార్థనలు

నిర్వహించారు. చంద్రబాబు తిరిగి ప్రజాక్షేత్రంలో ప్రజల కోసం పనిచేసేందుకు పరిపూర్ణ ఆరోగ్యం ప్రసాదించాలని ప్రార్థనలు జరిపించారు. వస్కా శ్యామ్ ఆధ్వర్యంలో మండల పార్టీ అధ్యక్షుడు చిట్టూరి శ్రీనివాస్, మద్దాల సుబ్రహ్మణ్యేశ్వరరావు,నేదునూరి వీర్రాజు, కళ్ళేపల్లి వెంకట సుబ్బరాజు, సయ్యపరాజు సత్తిబాబురాజు, బడుగు భాస్కర జోగేష్, మోర్త సత్తిబాబు, ముత్తాబత్తుల యేసు, కోడూరి చిన్న, చిల్లే గోవిందు తదితరులు పాల్గొన్నారు.

ఆదిత్య విద్యార్థుల పారిశ్రామిక సందర్శన

విశాలాంధ్ర - గండేపల్లి : గండేపల్లి మండలం సూరంపాలెం ఆదిత్య గ్లోబల్ బిజినెస్ స్కూల్ నందు చదువుచున్న మేనేజ్మెంట్ విద్యార్థులు తూర్పు గోదావరి జిల్లా రాజానగరం మండలం కానవరం గ్రామంలో వైభవ్ ఇండస్ట్రీస్,

ఆంధ్రా గోలీ సోడా పరిశ్రమను సందర్శించినట్లు ఆదిత్య విద్యా సంస్థల డైరెక్టర్ డా ఎన్ సుగుణారెడ్డి తెలియజేసారు. విద్యార్థులు అందరూ ఈ క్షేత్ర పరిశీలనను సంతృప్తి కరంగా ముగించి తద్వారా పొందిన జ్ఞానాన్ని భవిష్యత్‌లో వ్యాపార పారిశ్రామిక రంగాలలో అన్వయించుకొని ఉజ్వల మైన ప్రగతికి బాటలు వేసుకోవాలని ఆమె అన్నారు.

చంద్రబాబుకు మద్దతుగా సర్వమత ప్రార్ధనలు

విశాలాంధ్ర - రావులపాలెం : సర్వ మతాలు న్యాయానికి రక్షణగా నిలుస్తాయని రాష్ట్ర టీడీపీ ఉపాధ్యకులు, కొత్తపేట నియోజకవర్గ టిడిపి ఇంచార్జ్ బండారు సత్యానందరావు అన్నారు. చంద్రబాబు నాయుడు విడుదల కొరకు

రావులపాలెం పార్టీ ఆఫీస్ నుంచి పాదయాత్రగా మారుతీ నగర్‌లో వున్న శ్రీ అభయాంజనేయ స్వామివారిని, మార్కెట్‌లో గల సిద్ధి వినాయక స్వామివారిని, శ్రీనివాస్ నగర్‌లోని శ్రీ వెంకటేశ్వర స్వామివార్లకి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం లిటిల్ ఫ్లాక్ లూదరన్ చర్చిలో ఫాదర్ సిఆర్ ప్రత్యేక ప్రార్ధనలు చేశారు. అనంతరం కొత్తపేట రోడ్‌లో గల మసీద్‌లో నమాజ్ చేసి చంద్రబాబు త్వరగా బయటకు రావాలని ప్రార్ధనలు చేశారు. ఈ కార్యక్రమంలో రావులపాలెం మండల టీడీపీ నాయకులతో కలసి రాష్ట్రకార్యదర్శి, కొత్తపేట నియోజకవర్గ పరిశీలకులు వాసిరెడ్డి రాంబాబు పాల్గొన్నారు.

టీడీపీ రిలే నిరాహార దీక్ష

విశాలాంధ్ర - పి గన్నవరం : టిడిపి అధినేత చంద్రబాబు అరెస్టును ఖండిస్తూ పి గన్నవరంలో తెలుగుదేశం పార్టీ శెట్టిబలిజ సాధికార కమిటీ నాయకులు మంగళవారం రిలే నిరాహార దీక్షలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పి గన్నవరం నియోజకవర్గ

తెలుగుదేశం పార్టీ సహా సమన్వయకర్త నామన రాంబాబు పాల్గొని మాట్లాడుతూ టిడిపి అధినేత చంద్రబాబు అరెస్టు అయినప్పటి నుండి 30 రోజులపాటు పి గన్నవరంలో రిలే నిరాహార దీక్షలను నిర్వహిస్తున్నామని అన్నారు. బుధవారం నుండి పి గన్నవరం నియోజకవర్గంలోని గ్రామాలలో ప్రచార కార్యక్రమాలను నిర్వహించనున్నట్లు ఆయన తెలిపారు. ఈ ప్రచార కార్యక్రమాలను తెలుగుదేశం పార్టీ శ్రేణులు విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర కార్యనిర్వహక కార్యదర్శి డొక్కా నాథ్ బాబు, టిడిపి రాష్ట్ర బీసీ సెల్ ఉపాధ్యక్షుడు మట్టపర్తి రామకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

అనుమతిస్తే ఆపరేషన్ థియేటర్‌కు మరమ్మతులు

విశాలాంధ్ర కథనానికి స్పందించిన చిన్నం రామకోటయ్య

విశాలాంధ్ర - చాట్రాయి : మూడేళ్లుగా మూసేసిన ఆపరేషన్ థియేటర్ కుటుంబ నియంత్రణ ఆపరేషన్ కోసం అవస్థలుఅనే శీర్షికతో విశాలాంధ్రలో ప్రచురించిన కథనానికి నూజివీడు మాజీ శాసనసభ్యులు చిన్నం రామకోటయ్య స్పందించారు. రామకోటయ్య చాట్రాయి తహసీల్దారు విశ్వనాథరావుకు లిఖితపూర్వకమైన

వినతిపత్రాన్ని పంపించారు. చాట్రాయి మండల ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆపరేషన్ థియేటర్ గడచిన మూడు సంవత్సరాలుగా మరమ్మతులు వలన ఆపరేషన్ నిలిపివేశారనే వార్త కథనాన్ని తాను పత్రికలో చూసానని మీరు అనుమతిస్తే తన వ్యక్తిగత నిధుల నుండి పూర్తిస్థాయిలో మరమ్మత్తులు చేయించి ప్రజలకు తన వంతు సహాయ సహకారాలు అందిస్తానని ఆయన కోరారు.

ఆదిత్య ఇంజనీరింగ్ కాలేజ్‌లో అవగాహనా సదస్సు

విశాలాంధ్ర - కాకినాడ : ప్రపంచ మానసిక ఆరోగ్య దినోత్సవం సందర్భంగా రోటరీ క్లబ్ ఆఫ్ కాకినాడ ఆధ్వర్యంలో సూరంపాలెం ఆదిత్యా ఇంజనీరింగ్ కాలేజ్‌లో అవగాహనా కార్యక్రమాన్ని నిర్వహించారు. రోటరీ మెంటల్ హెల్త్ డిస్ట్రిక్ట్ చైర్ డాక్టర్ వాడ్రేవు రవి ముఖ్య అతిథిగా పాల్గొని 3 వందల మంది విద్యార్థులకు అవగాహన కల్పించారు. అనంతరం ముఖ్య అతిధి డాక్టర్ వాడ్రేవు రవిని

ఆదిత్య ఇంజనీరింగ్ కాలేజ్ తరపున ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో రోటరీ క్లబ్ ఆఫ్ కాకినాడ అధ్యక్షులు గోపు కాశీవిశ్వనాథ్, సెక్రటరీ అరిగెల వేంకటేశ్వరరావు బాబీ, క్లబ్ సభ్యులు పోలిశెట్టి ఈశ్వరరావు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

తెలుగు భాష కీర్తిని ప్రపంచ దేశాలకు చాటి చెప్పేందుకు కృషి

విశాలాంధ్ర - రాజానగరం : తెలుగు భాషలోని మాధుర్యం,సౌదర్యంతో పాటు కీర్తిని ప్రపంచ దేశాలకు మరోసారి చాటి చెప్పేందుకు కృషి చేస్తున్నామని ఆంధ్ర సారస్వత పరిషత్ అధ్యక్షులు డాక్టర్ గజల్ శ్రీనివాస్ అన్నారు. మండలంలోని గైట్ ఇంజనీరింగ్ కళాశాలలో ఆంధ్ర

సారస్వత పరిషత్, చైతన్య విద్యా సంస్థల సంయుక్త ఆధ్వర్యంలో జనవరిలో జరగనున్న అంతర్జాతీయ తెలుగు మహా సభలకు సంబంధించి గోడపత్రికలను మంగళవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శ్రీ రాజరాజ నరేంద్రుని పట్టాభిషేక సహస్రాబ్ది ఉత్సవాలను పురస్కరించుకుని రానున్న జనవరి 5,6,7 తేదీలలో 2వ అంతర్జాతీయ తెలుగు మహా సభలను గైట్ ప్రాంగణం లో ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పారు. ఆంధ్రమేవ జయతే అన్న నినాదంతో తెలుగుభాష లోని సుమారు 25 సాహితీ ప్రక్రియలపై ప్రముఖులతో సదస్సులు, సాంస్కృతిక కార్యక్రమాలకి సుమారు 70 దేశాల నుండి ప్రతినిధులు హాజవుతున్నట్లు చెప్పారు. జనవరి 2వ తేదీన రాజమండ్రిలో 25 శకటాలతో శోభాయాత్ర నిర్వహించనున్నట్లు చెప్పారు.చైతన్య విద్యాసంస్థలు వ్యవస్థాపకులు కెవివి.సత్యనారాయణ రాజు(చైతన్య రాజు)మాట్లాడుతూ అమ్మ భాష తెలుగు భాషా వికాసం కోసం మూడు రోజులపాటు తమ కళాశాల ప్రాంగణంలో మహాసభలు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో మహాసభల సమన్వయకర్త ప్రిన్సిపాల్ శర్మ, కేశిరాజు రాంప్రసాద్, బాబుశ్రీ,అద్దాల వాసుదేవరావు,తదితరులు పాల్గొన్నారు.

జగన్మోహన్‌రెడ్డిని గద్దె దించేవరకు పోరాటం

విశాలాంధ్ర - కిర్లంపూడి : కాకినాడ జిల్లా మండల కేంద్రమైన కిర్లంపూడి మదీనా జామియా మసీదులో మత గురువు సంషుల్ హక్, ముస్లిం పెద్దలు ఖయ్యుమ్ భాషా, కాలేషా, బాషా, ఫకీర్ సాహెబ్ తదితరుల ఆధ్వర్యంలో ప్రజాస్వామ్య పరిరక్షణకు చంద్రబాబు నాయుడు అక్రమ కేసు నుండి త్వరతగతిని విడుదల అవ్వాలని అల్లాను కోరుతూ జగ్గంపేట మాజీ ఎమ్మెల్యే, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు, జ్యోతుల

నెహ్రూ ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఈ సందర్భంగా జ్యోతుల నెహ్రూ మాట్లాడుతూ చంద్రబాబు సత్య శీలుడుగా భగవత్ సంకల్పంతో బయటికి రావాలని సర్వమత ప్రార్థనలు నిర్వహిస్తున్నామని, ఈ రోజు ఉదయం కృష్ణునిపాలెం పరిశుద్ధ ఆలయంలో ప్రభు ఆశీస్సులు తీసుకోవడం జరిగిందన్నారు. కిర్లంపూడి మసీదులో అల్లాను ప్రార్థించి అనంతరం కలియుగ ప్రత్యక్ష దైవం తాళ్లూరు జీయ్యన్న స్వామి మఠంలో వెంకటేశ్వర స్వామి వారికి పూజలు నిర్వహిస్తామని తెలిపారు. నియంతృత్వ పోకడలతో రాష్ట్రాన్ని పరిపాలిస్తున్న ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డిని గద్దె దింపి. ఇంటికి పంపే వరకు పోరాటం సాగిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్‌విఎస్ అప్పలరాజు, చదరం చంటిబాబు, మారిశెట్టి భద్రం, తూము కుమార్, కుర్ల చినబాబు, వీరంరెడ్డి కాశీబాబు, జగపతినగరం సర్పంచ్ మహేంద్రాడ శ్రీలత, గుడాల రాంబాబు, బస్వా వీరబాబు, కొత్త కొండబాబు, బొదిరెడ్ల సుబ్బారావు, అనుకుల శ్రీకాంత్ గండే కాశి, బొడ్డేటి సుమన్, కుంచె తాతాజీ, మదిరెడ్డి సూరిబాబు, బుద్ధ జగత్, తూము కళ్యాణ్, దిడ్డి చిట్టి, కట్టు నాని, బద్రే బుల్లప్పి అధిక సంఖ్యలో టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

డిగ్రీ విద్యార్థులచే ఫ్రీడమ్ రన్

విశాలాంధ్ర - అన్నవరం : స్థానిక సత్యదేవా డిగ్రీ కళాశాల వద్ద ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో ఫిట్ ఇండియా స్వచ్ఛభారత్ ఫ్రీడం రన్ 4.0 నిర్వహించారు. కళాశాల ప్రిన్సిపాల్ ఆర్ రామ్మోహన రావు ఎన్ఎస్ఎస్ జండా ఊపి ప్రారంభించారు. సత్య దేవా డిగ్రీ కళాశాల నుండి ప్రారంభమై అన్నవరం

పాత బస్టాండ్ వరకు కొనసాగింది. విద్యార్థులందరూ మానవహారంగా ఏర్పడి ఫిట్ ఇండియా, స్ట్రాంగ్ ఇండియా అంటూ నినాదాలు ఇచ్చారు. ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ ఆర్‌వి రమణ, జి సూరిబాబుల పర్యవేక్షణలో నిర్వహించారు.

జగనన్న ఆరోగ్య సురక్ష ప్రారంభం

విశాలాంధ్ర - ప్రత్తిపాడు : ప్రత్తిపాడు మండలం ధర్మవరం సచివాలయం 1 హెల్త్ క్లినిక్‌లో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం గ్రామ సర్పంచ్ బి సుశీల అబ్బాయి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ప్రత్తిపాడు శాసనసభ్యులు పర్వత పూర్ణచంద్ర ప్రసాద్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పర్వత

మాట్లాడుతూ రాష్ట్రంలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి పేదల ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో పెట్టుకొని, ప్రజలకు మెరుగైన వైద్యం అందించేందుకు జగనన్న ఆరోగ్య సురక్ష ద్వారా వైద్యం సేవలు అందజేయడం జరుగుతుందని ఎమ్మెల్యే అన్నారు. ఈ అవకాశాన్ని గ్రామ ప్రజలందరూ వినియోగించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో పలు రకాల పరీక్షలు నిర్వహించి అనంతరం ఉచితంగా మందులు జగనన్న ఆరోగ్య సురక్ష బ్యాగులు పంపిణీ చేశారు. సుమారు 464 మందికి వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రాచపల్లి పిహెచ్సి వైద్యాధికారిలు ఆర్ఆర్ పవన్ కుమార్, వై గీత సుధా, శివ కుమార్, స్పెషలిస్ట్ వైద్యులు నిస్సి, విక్రమ్, గ్రామ పంచాయతీ కార్యదర్శి డి శ్రీనివాసరావు, ఎంపీపీ జీకే సుధాకర్, రాష్ట్ర సాహిత్య అకాడమీ డైరెక్టర్ మారిశెట్టి శివకుమార్, సొసైటీ చైర్మన్ చక్కపల్లి సత్తిబాబు, ఏఎంసీ వైస్ చైర్మన్ శేర్ కృష్ణ, ఎంపీటీసీ జువ్వల సుజాత బాబులు, లోండ బాబు, పిన్నిశెట్టి పకాష్, మాజీ సొసైటీ చైర్మన్ జువ్వల చినబాబు, అంగన్వాడి సిబ్బంది, వైద్య సిబ్బంది, సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.

పాఠశాలలకు వంట సామాగ్రి పంపిణీ

విశాలాంధ్ర - ఉండ్రాజవరం: మండలంలోని పాఠశాలలకు వంట సామాగ్రి పంపిణీ చేసినట్లు మండల విద్యాశాఖ అధికారి సిహెచ్ సక్సేనా రాజు మంగళవారం తెలిపారు. హస్తాలు, బేసిన్లు, దబారాలు, కడాయి, కురిపి వంటి ప్రభుత్వం అందజేసిన ఆరు రకాల వంట సామాగ్రి ని మండలంలోని 40 పాఠశాలలకు పంపిణీ చేసినట్టు ఆయన చెప్పారు. మిడ్ డే మీల్ కార్మికులకు వంట చేసేందుకు పంపిణీ చేసిన పాత సామాగ్రి తో పాటు అదనంగా కొత్తవాటిని అందజేసినట్లు ఆయన తెలిపారు.